తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

● జిల్లా జడ్జి దీప్తి

మాట్లాడుతున్న జిల్లా జడ్జి దీప్తి

నకిరేకల్, అక్టోబర్ 5 : వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదే అని జిల్లా జడ్జి దీప్తి అన్నారు. లయన్స్ క్లబ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్‌లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వృద్ధులను వారి పిల్లలు ఎలా చూసుకోవాలనే విషయాన్ని వివరించారు. అంతకుముందు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, కందాల పాపిరెడ్డి, నవ్య అధ్యక్షులు కె. స్వప్నారెడ్డి, ఎన్. రమాదేవి, డాక్టర వీరబ్రహ్మం, వై. యాదగిరిరెడ్డి, డి. సత్యనారాయణ, బి. రమేశ్, శంభులింగారెడ్డి, కందాల లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్. సూర్యచంద్రరావు, ట్రస్ట్ చైర్మన్ ఎన్. రామ్మోహన్‌రావు, సెక్రటరీ వై. యాదగిరిరెడ్డి, ట్రెజరర్ కె. నారాయణరెడ్డి పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్లాలి

● తాసీల్దార్ ప్రసాద్

చందంపేట : సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

కట్టంగూర్, అక్టోబర్ 5 : మండలంలోని రామచంద్రాపురంలో జరుగుతున్న కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను సంబంధిత సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు ఆదేశించారు. గ్రామంలో జరుగుతున్న సర్వేను శనివారం వారు పరిశీలించారు. సర్వే పత్రాను నింపేటప్పుడు తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వారి వెంట ఇన్‌చార్జి ఎంపీఓ చింతపల్లి చలపతి, ఆర్ఐ కుమార్‌రెడ్డి, పంచాయ తీ కార్యదర్శులు, సర్వే సిబ్బంది ఉన్నారు.

చందంపేట : మండలంలోని అచ్చంపేట పట్టి గ్రామంలో చేపడుతున్న సర్వే శనివారం కొనసాగింది. రెవెన్యూ అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని కొణతాల పల్లి గ్రామంలో శనివారం తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ కున్‌రెడ్డి విజయకుమారి ఆధ్వర్యంలో సర్వే కొనసాగింది. గ్రామంలో సర్వే చేయడంతో పాటు వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఐ సంతోషి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, సిబ్బంది రమేశ్, మహేశ్, ముత్యాలమ్మ, కార్యదర్శులు పాల్గొన్నారు.

చండూరు : మున్సిపల్ పరిధిలోని 3 వార్డుల్లో డిజిటల్ హెల్త్ కార్డు సర్వే కార్యక్రమం కొనసాగుతున్నది. మున్సిపల్ కమిషనర్ మునీర్‌అలీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ మాధవరెడ్డి, గట్టుప్పల్, మునుగోడు తాసీల్దార్లు రాములు, శ్రీనివాసులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు.

వైభవంగా కంఠ మహేశ్వరస్వామికి బోనాలు

ఆలయానికి బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

కట్టంగూర్, అక్టోబర్ 5 : కట్టంగూర్‌లోని కంఠ మహేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సురమాంబదేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మతల్లి దేవతల ఆలయ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలి వెళ్లి నైవేద్యం సమర్పించారు. గౌడ కులస్తులు మోకు ముస్తాదులకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ నమ్ముల సత్యనారాయణ, గౌడ సంఘం అధ్యక్షుడు కొంపెల్లి యాదయ్య, సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న తాసీల్దార్ పద్మ

మాడ్గులపల్లి, అక్టోబర్ 5: మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం తాసీల్దార్ పద్మ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు చింతకాయల సతీశ్, మునగాల రామచంద్రారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి, మంచికంటి నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన చామకూరి సత్యనారాయణ తండ్రి రాములు, వయస్సు 48 సంగి వృత్తి, వ్యవసాయం, నివాసం చేపూర్ గ్రామం, గుర్రంపోడు మండలం, నల్లగొండ జిల్లా, గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి వ్యవసాయ భూమి యొక్క ఒరిజినల్ దస్తావేజు నం.3812/2007, Dated:12-04-2007, SRO-Devarakonda ఇట్టి దస్తావేజు కోతలపురం నుండి గుర్రంపోడుకు బైక్ మీద వెలుచుండగా మార్గమద్యములో పోయినది ఇట్టి విషయమై గుర్రంపోడు పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినారు సదరు ఆస్తి యొక్క వివరములు వ్యవసాయ భూమి సర్వే నెం.468, విస్తీర్ణం, 1.14 Gts. చేపూర్ గ్రామం, గుర్రంపోడు మండలం, నల్లగొండ జిల్లా సదరు ఆస్తి యొక్కు హద్దులు ఉత్తరం: కిల్లారి మారయ్య గారి భూమి, దక్షిణం: బొడ్డు లింగయ్య గారి భూమి, తూర్పు: డొంక, పడమర: పిట్ల సత్యనారాయణ గారి భూమి, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్ లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393
నల్లగొండ
తేది:05-10-2024

పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

నకిరేకల్, అక్టోబర్ 5 : ఈ నెల 24న ఉస్మానియా యూనివర్శిటీలో, 21న నల్లగొండలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా మాజీ కార్యదర్శి చెరుకు సతీశ్ పిలుపు నిచ్చారు. నకిరేకల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ వద్ద శనివారం ఉత్సావాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఇందూరు సాగర్, అంబటి చిరంజీవి, చెరుకు సైదులు, అనిల్, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

అన్నపూర్ణాదేవిగా దుర్గామాత

● జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు
● మండపాల వద్ద అన్నదానాలు

మిర్యాలగూడ : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

చిట్యాల :అమ్మవారికి సమర్పించిన నైవేద్యాలు

రామగిరి, అక్టోబర్ 5: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్గామాత అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలకు భవానీదీక్ష స్వాములతోపాటు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నవరసాలతోపాటు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేపట్టారు. నల్లగొండలోని రాక్‌హిల్స్‌కాలనీలోని రోడ్డు నం-6లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుమ్ములమోహన్‌రెడ్డి, సైదులుగౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

108 రకాల నైవేద్యాలు

చిట్యాల : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కనకదుర్గ దేవాలయంలో ప్రతిష్ఠించిన అమ్మవారు శనివారం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా చిట్యాలకు చెందిన మహిళలు 108 రకాల నైవేద్యాలను తయారు చేసి అమ్మవారికి సమర్పించారు. సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

వివేకానందనగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

రాక్‌హిల్స్ కాలనీలో పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జాతీయ స్థాయిలో రాణించాలి

● ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ

పోటీలను ప్రారంభిస్తున్న ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ

రామగిరి, అక్టోబర్ 5: ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జాతీయస్థాయిలో రాణించి ఎంజీయూ ఖ్యాతిని చాటాలని ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ఎం.రామకృష్ణ సూచించారు. నల్లగొండలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్(పీఆర్డీ)-2024 కోసం ఎంజీయూ పరిధిలోని ఉమ్మడి జిల్లాకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఎంపికను శనివారం యూనివర్సిటీలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వలంటీర్లకు రన్నింగ్, పరడ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వలంటీర్ల జాబితాను త్వరలో ప్రకటిస్తామన్నారు. ఎంపికైన వలంటీర్లను మహారాష్ట్రలోని బెల్గాంలో నవంబర్ 12 నుంచి 21వరకు జరిగే పీఆర్డీకి పంపిస్తామని, వలంటీర్లు కళాశాల బోనఫైడ్ సర్టిఫికెట్, ఐడీకార్డు, స్పెషల్ క్యాంపు సర్టిఫికెట్స్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు నర్సింహ, సంజయ్, ఎంజీయూ పీడీ ఆర్.మురళి, సిబ్బంది ఆర్.హరికిషన్‌రావు, వలంటీర్లు, పీఓలు పాల్గొన్నారు.

బెజ్జికల్ వద్ద ఎల్-2 కాల్వకు గండి

మూడు రోజులుగా వృథాగా పోతున్న సాగునీరు

కాల్వకు గండి పడడంతో వృథాగా పోతున్న నీరు

త్రిపురారం, అక్టోబర్ 5: మండలంలోని బెజ్జికల్ గ్రామం వద్ద ఎల్-4 కాల్వ పరిధిలోని ఎల్-2 కెనాల్‌కు మూడు రోజుల క్రితం గండి పడింది. అధికారులు పట్టించుకోక పోవడంతో నీరంతా పొలాల మీదుగా వృథాగా పోతున్నాయని రైతులు తెలిపారు. దాంతో చెన్నాయిపాలెం, అల్వాలపాడు, లావూడి తండా గ్రామాల్లోని కాల్వ చివరి భూములకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఎన్ఎస్పీ అధికారులు స్పందించి త్వరగా గండి పూడ్చాలని కోరుతున్నారు.

నిధుల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

● డీఎల్‌పీఓ రాఘవరావు

స్థానికులతో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ రాఘవరావు

త్రిపురారం, అక్టోబర్ 5 : గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణ, నిధుల ఖర్చు విషయంలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఎల్‌పీఓ రాఘవరావు అన్నారు. శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి 15వ ఆర్థిక సంఘం నిధులను దుర్వినియోగం చేశారని, గ్రామ పంచాయతీ సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు అందించడం లేదని గతనెల 23న గ్రామంలోని కొంతమంది యువకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ రికార్డులను స్వాధీనం చేసుకున్నామని, వాటిని పరిశీలించిన అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి జాఫర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ మిషన్ భగీరథ నీరందించాలి

● ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకట్‌రెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈ వెంకట్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 : మిషన్‌భగీరథ పైప్‌లైన్లలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని సరి చేయడం ద్వారా ప్రజలందరికీ తాగునీరు అందేలా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకట్‌రెడ్డి సూచించారు. మిషన్ భగీరథ నీటి నిర్వహణపై గ్రామ సహాయకులకు నిర్వహిస్తున్న నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పైప్‌లైన్ లోపాలను గుర్తించి సరిచేసే ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఈ మౌనిక పాల్గొన్నారు.

నేడు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, అక్టోబర్ 5: పట్టణంలోని సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు. బంగారుగడ్డ, రామచంద్రగూడెం, తాళ్లగడ్డ, రాంనగర్, సీతారాంపురం, చైతన్యనగర్, గాంధీనగర్, రెడ్డికాలనీ, అశోక్‌నగర్, ఇస్లాంపుర, డాక్టర్స్ కాలనీ, వినోభానగర్ వాసవీనగర్, టాకారోడ్డు, కృష్ణకాలనీ, మెయిన్ బజార్లకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఏర్పడనున్న నేపథ్యంలో ప్రజలు సహకరించాలని కోరారు.

మాడ్గులపల్లిలో..

మాడ్గులపల్లి : స్థానిక సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం 33కేవీ సీత్యాతండా ఫీడర్, లక్ష్మీదేవిగూడెం ఫీడర్ల పరిధిలోని తడకమళ్ల, మొల్కపట్నం, లక్ష్మీదేవిగూడెం, పాములపాడు గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ నాగరాజు తెలిపారు.

చిట్యాల వాసికి డాక్టరేట్

విజయలక్ష్మి

చిట్యాల, అక్టోబర్ 5 : చిట్యాలకు చెందిన మాజీ జడ్పీటీసీ శేపూరి యాదయ్య కుమార్తె విజయలక్ష్మి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. ప్రొఫెసర్ కృష్ణ శైలజ నేతృత్వంలో 'ఫార్ములేషన్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ గ్యాస్ట్రో రిటెన్టివ్ ఫ్లోటింగ్ మైక్రో స్పియర్స్ ఆఫ్ యాంటీ హైపర్ టెన్సివ్ డ్రగ్స్' అనే అంశంపై ఆమె పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించారు. దానిని పరిశీలించిన యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా అందించింది. విజయలక్ష్మి ప్రస్తుతం సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్‌లో ఫార్మసీ డిపార్టుమెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

ఐటీఐ కళాశాలలో నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు

హాలియా, అక్టోబర్ 5 : హాలియాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో టాటా టెక్నాలజీస్ సహకారంతో ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో ప్రవేశానికి ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అండాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని, అర్హత ఆసక్తి ఉన్న వారు https;//iti.telangana.gov.in లో ఈ నెల 5 నుంచి 9వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8686880100, 8341387860 నంబర్లను సంప్రదించాని సూచించారు.

22లోగా బీఈడీ రివాల్యుయేషన్‌కు అవకాశం

రామగిరి, అక్టోబర్ 5: ఎంజీయూ పరిధిలోని బీఈడీ 4వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, సెమిస్టర్ 1, 2, 3 బ్యాక్‌లాగ్, బీఈడీ ఇయర్‌వైజ్ పరీక్షల రివాల్యుయేషన్‌కు ఈ నెల 22 వరకు అవకాశం ఉందని, ప్రతి పేపర్‌కు రూ. 200 చెల్లించాల్సి ఉంటుందని ఎంజీయూ సీఓఈ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జవాబు పత్రాల ఫొటో కాపీకి రూ. వెయ్యి చెల్లించి వర్సిటీలో పొందవచ్చని పేర్కొన్నారు.

చెట్ల మొద్దులకు వేలం

కేతేపల్లి, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న భారీ వృక్షాలు ఇటీవల కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి నేలకొరిగాయి. దాంతో ఆయా చెట్ల మొద్దులను విక్రయించేందుకు అధికారులు శనివారం వేలం నిర్వహించారు. ఇందులో ఆరుగురు వ్యక్తులు పాల్గొనగా మండల కేంద్రానికి చెందిన నాగాచారి రూ.20 వేలకు మొద్దులను దక్కించుకున్నాడు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

లక్ష్మమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 : మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కోమటిరెడ్డి లక్ష్మమ్మ మృతి చెందారు. శనివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మమ్మ అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, పార్టీ మండలాధ్యక్షుడు బత్తుల ఊషయ్య, పబ్బతి వెంకట్‌రెడ్డి, వడ్డె భూపాల్‌రెడ్డి, గుత్తా వెంకట్‌రామ్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భరత్‌గౌడ్, ధర్మయ్య, చెరుకు సైదులు, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంకతి

మార్కెట్ చైర్మన్ అంకతి సత్యనారాయణ

నిడమనూరు, అక్టోబర్ 5 : నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పార్వతీపురం గ్రామానికి చెందిన అంకతి సత్యనారాయణతో పాటు పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు యడవల్లి రంగశాయిరెడ్డి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందిన అంకతి సత్యంకు చైర్మన్ పదవి దక్కింది. వైస్ చైర్మన్‌గా త్రిపురారం మండలానికి చెందిన బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లుగా మన్నెం శంకర్, పాల్వాయి చంద్రశేఖర్‌రెడ్డి, మెండె వెంకటేశ్వర్లు, వంగాల అనిల్‌కుమార్‌రెడ్డి, సపావత్ శ్రీను, ఎండీ. యాకూబ్ అలీ, అనుముల మంజుల, కురపాటి సైదులు, గంగుల గురువయ్య, రేపాల మధుసూదన్, బెలిదె అశోక్‌ను నియమించారు. వీరితో పాటు త్రిపురారం పీఏసీఎస్ చైర్మన్, మార్కెటింగ్ డీఎంఓ, హాలియా వ్యవసాయ శాఖ ఏడీఏ, నిడమనూరు గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి డైరెక్టర్లుగా కొనసాగనున్నారు.

విధేయతకు పట్టం

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితుడైన అంకతి సత్యం కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేస్తున్నారు. ఆయన తండ్రి దివంగత అంకతి వెంకటయ్య కూడా కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా పని చేశారు. 1973 నుంచి 2000 వరకు ఉమ్మడి తుమ్మడం పంచాయతీ సర్పంచ్‌గా సేవలందించారు. అంకతి సత్యనారాయణను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడంపై హర్షం వ్యక్తమవుతోంది.

సైన్స్‌పట్ల ఆసక్తి పెంచేందుకే చెకుముకి పరీక్ష

● జేవీవీ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణారెడ్డి

మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

రామగిరి, అక్టోబర్ 5: విద్యార్థుల్లో సైన్స్‌పట్ల ఆసక్తి పెంచేందుకే చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నట్లు జేవీవీ రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. నల్లగొండలోని సంఘం జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జేవీవీ సభ్యత్వాలను నమోదు చేయాలని, చెకుముకి పత్రికకు చందాదారులను చేర్పించాలని కోరారు. చెకుముకి పరీక్షకు విద్యార్థులు అత్యధికంగా హాజరయ్యేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో సంఘం సభ్యులు గుత్తి కొండ సుదర్శన్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, ఉస్మాన్‌అలీ. వి.చంద్రశేఖర్‌రెడ్డి, భద్రయ్య, స్వప్న, కోకిల పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిపై కేసు

వివరాలు వెల్లడిస్తున్న సీఐ ధనుంజయ

గుర్రంపోడ్, సెప్టెంబర్ 5: మండలంలోని బుడ్డరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సింగం ముత్యాలు తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతుండడంతో వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సింగం ముత్యాలు తన ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతుండగా శనివారం మండల వ్యవసాయ అధికారి సమక్షంలో 128 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ధనుంజయ తెలిపారు. ఎస్ఐలు వేమిరెడ్డి నారాయణరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా కాకా జయంతి

చండూరు : వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్ పర్సన్, కౌన్సిలర్లు

నీలగిరి, అక్టోబర్ 5 : మాజీ కేంద్ర మంత్రి జి.వెంకటస్వామి(కాకా) జయంతిని శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. నల్లగొండ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శరత్‌చంద్ర పవార్, మున్సిపాలిటీలో చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి అక్టోబర్ 5 : చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన ఘటన మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తొండల్‌వాయి గ్రామానికి చెందిన జల్ల సైదులు(55) గ్రామ చెరువులో చేపల వేటకు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి రాక పోవడంతో కుటుంబ సభ్యులు చెరువువద్దకు వెళ్లి చూడగా చెప్పులు బయట ఉండడంతో చెరువులో వెతికారు. చెరువులోని బురదలో కూరుకు పోయి సైదులు మృతదేహం లభ్యమైంది. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

సంబురంగా బతుకమ్మ వేడుకలు

● నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మతో ఆడిపాడిన మహిళలు

నకిరేకల్ : పీఆర్‌టీయూ కార్యాలయంలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న టీచర్లు

రామగిరి, అక్టోబర్ 5: తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ సంబురాలు వైభవంగా సాగుతున్నాయి. శనివారం నాలుగో రోజు నానె బియ్యం బతుకమ్మను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. నల్లగొండలోని టీఎన్‌జీఓ భవనంలో, నల్లగొండ క్లబ్‌లో ఉద్యోగులు, మహిళాలు అత్యధికంగా హాజరై బతుకమ్మలతో ఆడిపాడారు. దాంతో ఆ ప్రాంతమంతా సందడిగా మారింది.

నల్లగొండ క్లబ్‌లో బతుకమ్మలతో మహిళలు, యువతులు

టీఎన్‌జీఓ భవన్‌లో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు